బాల్య వివాహాలపై ప్రత్యేక దృష్టి: కమిషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా సంబంధిత అధికారులు దృష్టి సారించాలని మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన అంగన్‌వాడీ, ఏఎన్ఎంలు, మెప్మా పోలీసు శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కమీషనర్ మాట్లాడుతూ సంబంధిత ప్రభుత్వ శాఖలు బాల్య వివాహాల పట్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. సీడీపీఓ ముంతాజ్‌బేగం, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ చట్టాలను, నియమ నిబంధనలను ధిక్కరించి ఎవరైనా బాల్య వివాహాలకు సిద్ధపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్ర మంలో మండల విద్యాశాఖా ధికారులు వెంకటేశ్వరరావు, శివప్రసాద్ కూడా ప్రసంగించారు. సమావేశంలో మెప్మా సీవోలు వసంత్‌రెడ్డి, ప్రజ్యోత్ పాల్గొన్నారు.

గోపనపల్లెలో పొలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని గోపనపల్లె గ్రామంలో వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మురళీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగు ఖర్చును తగ్గించుకొని అధిక దిగుబడి పెంచుకునే దిశగా సూచనలు సలహాలు ఇచ్చారు. ఏ పురుగులకు ఏ మందులు వాడాలో, ఏ జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. అలాగే రైతులకు పంట సాగులో సలహాలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో విఏఏ అరుణ్,రైతులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సైన్స్ సెమినార్లో ఉషా కిరణ్ విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర - వేంపల్లి: నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం వారు నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్లో వేంపల్లి ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని గజ్జల హర్షిని మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయి సెమినార్ కు ఎంపికైనట్లు కరస్పాండెంట్ బి.ఎస్ . రమణారెడ్డి తెలియజేశారు. చిరుధాన్యాలు పౌష్టిక ఆహారమా లేక ప్రీతికర ఆహారమా అన్న అంశంపై పులివెందులలోని రమణప్ప సత్రం బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈనెల 25వ తేదీన విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ లో హర్షిని పాల్గొననున్నది. తమ విద్యార్థి సాధించిన విజయం పట్ల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి, ఉపాధ్యాయ బృందము హర్షం వ్యక్తం చేశారు.

చెత్త రహిత మునిసిపాలిటీగా పులివెందుల

విశాలాంధ్ర - పులివెందుల: పులివెందులను చెత్తరహిత మునిసిపాలిటీగా తీర్చి దిద్దడమే తమ ఉద్దేశమని చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సి పల్ కమిషనర్ నరసింహారెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం పలు ప్రాంతాల్లో వారు కలియతిరిగి ఇరువురు పారిశుధ్య కార్మికులతో కలిసి కాసేపు చీపురు పట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పులివెందులలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పూర్తి సహకారం అందిస్తున్నాడంతో ఆ మేరకు ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందుకు . ప్రతి ఒక్కరూ సహకరించాల్సిందిగా వారు కోరారు.

మున్సిపల్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం ధర్నా

విశాలాంధ్ర - మైదుకూరు : ఏఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక మున్సి పాలిటీ కార్యాలయం దగ్గర శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్ లు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తున్న మున్సిపల్ పర్మినెంట్,ఔట్ సోర్సింగ్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల,డ్రైవర్ల,క్లాప్ డ్రైవర్ల, ఆఫీస్ సిబ్బంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ ఊసే లేకుండా మిన్నకున్నదని, పర్మినెంట్ కార్మికుల జిపిఎఫ్ ఖాతాల తెరవింపుపై గానీ, సరెండర్ లీవుల ఎన్క్యాష్మెంట్ 2యేండ్లు దాటినా విడుదలపై ప్రభుత్వంలో చలనమే లేకున్నదని వారు అన్నారు. ఒకవైపు పెండింగ్ సమస్యలు ఆంజనేయుని తోక మాదిరి పెరుగుతూనే వున్నా ఉద్యోగ, కార్మికుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అనే విషయం ఈ వైసీపీ సర్కార్ విస్మరిస్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మైదుకూరు కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఏపీ మున్సి పల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆలీ, చంద్ర, జర్నియా, దాసరి సతీష్, రవి, రమేష్, హరి, సాయి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు వైసిపికి సమాధి కడతాం



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు వైసిపికి సమాధి కడతాం అని టిడిపి నాయకులు పేర్కొన్నారు. టిడిపి నియోజక వర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు అధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలు ప్రారంభించి శుక్రవారానికి 10 వ రోజుకు చేరుకున్నాయి.పట్టువదలని విక్రమార్కుల్లా దళితులు పెద్ద ఎత్తున రిలేనిరాహార దీక్షల్లో కూర్చోని వైసిపికి సమాధి కడతామని ప్రతిన భూనారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు వంశంలోనే అవినీతి లేదన్నారు.చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు, వైసిపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. వైసిపి అరాచక పాలనలో వ్యవస్థలన్ని భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం హెూదాలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించిన చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయడం జగన్ దుర్వినియోగానికి పరాకాష్ట అని విమర్శించారు. టిడిపి నాయకులు సయ్యద్ మెహతాజ్ బేగం, కటికం సునీత , కమతం నాగరాజు, పెనగలూరు మండల బిసి నాయకులు పుచ్చకాయల రవికుమార్, తేనేపల్లి చిన్న,మద్దిన గిరినాయుడు, దుద్యాల జయచంద్ర,వలిమి కుమార్,పరిదం రామచంద్రయ్య, దళితులు నాయకులు పెద్ద ఎత్తున రిలేనిరాహార దీక్షల్లో పాల్గొన్నారు.

నగర పాలక సంస్థ ఎదుట మున్సిపల్ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపల్, కార్పొరేషన్ల, నగర పంచాయతీ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలలో బాగంగా శుక్రవారం ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అద్వర్యంలో కడప నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జి.వేణుగోపాల్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కేసీ.బాదుల్లా, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నగర కార్యదర్శి తారక రామారావులు మాట్లాడుతూ అశుతోష్ మిశ్రా నివేదిక ఆధారంగా పీఆర్సీలో నూతన వేతనాలు మున్సిపల్ ఉద్యోగ, కార్మికులకు చెల్లించాలని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరగాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మనెంట్ చేస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు? మున్సిపల్ కార్మికులకు నష్టం చేకూర్చే ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న మున్సిపల్ రెగ్యులర్ కార్మికుల ఏపీ జిఎల్ఐ సొమ్మును, గ్రాట్యుటీ సొమ్మును వారి ఖాతాల్లో ప్రభుత్వం సత్వరం జమ చేయాలని, జిపిఎఫ్ ఖాతాలు తెరవాలనీ వారు కోరారు. సిపిఎస్ విధానం రద్దు చేయాలని, పండుగ, జాతీయ సెలవు దినాలు కార్మికులకు అందివ్వాలి. వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కడప నగర అధ్యక్షుడు పిచ్చినేని. సుబ్బారాయుడు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర నాయకులు ఈశ్వరయ్య, వెంకటాద్రి, బాబు, బక్క పెంచలయ్య, చంద్రశేఖర్, కల్యాణ్ బాబు, అరుణ, విజయమ్మ, సునిత తదితరులు పాల్గొన్నారు.

సదరం క్యాంపునకు విశేష స్పందన.

విశాలాంధ్ర-పీలేరు: మనం నివసిస్తున్న సమాజంలో చాలా మంది వికలాం గులను మనం చుస్తూఉంటాం, వారిని చుస్తే జాలి, దయా కలుగు తుంది. వారిలో సామజిక, ఆర్థికా, సాం స్కృతిక, మాన సిక అడ్డంకులను అధిగమించడానికి వారికి వనరులపై పూర్తి సామర్థ్యం కల్పించడానికి వారి జీవన స్థితిగతులను కొంత మేరకు మార్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. అందులో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన సదరం క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఈ క్యాంపులో ఆర్థోపెడిక్ రోగులకు సంబంధించి వ్యాధిగ్రస్తుల కు సదరన్ క్యాంపు నిర్వహించడమైనది. పై శిబిరంలో 70 మంది పాల్గొన్నారు. కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ డాక్టర్ డి సోమశేఖర్ రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ పి.వి గిరిబాబు, ఆరోగ్య సూపర్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, పాల్గొన్నారు.

ప్రజారోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-గాలివీడు: ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయమని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గాలివీడు గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే ప్రజారోగ్య పరిరక్షణ కు ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. రాష్ట్రంలోని ఆస్పత్రులను ఆధునీకరించి, వైద్య సేవలను మెరుగు పరిచారన్నారు. ఇప్పుడు ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి, ముందస్తుగానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్య క్రమాన్ని చేపట్టారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రభుత్వ సిబ్బంది వాకబు చేసి, వైద్య శిబిరాల్లో పరీక్షలు అనంతరం అవసరమైన వారికి మెరుగైన వైద్యాన్ని అందిస్తారన్నారు. దీని ద్వారా ఆరోగ్య సమస్యలు మరింత పెద్దవై, చికిత్సకు లొంగని దశకు చేరకుండా ముందుగానే గుర్తించి, వైద్యం అందించి, ఆరోగ్యవంతులుగా చేయడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

యంబడి పోలయ్యపై రౌడీ షీటర్ కేసు ఎత్తివేయాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు యంబడి పోలయ్య పైన అక్రమంగ అన్యాయంగ నమోదు చేసిన రౌడీషీటర్ కేసును ఎత్తివేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి,అన్వేష్ ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రెటరీ ఒద్దేపోగు యోహోను, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు యంబడి ఈశ్వర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం పోరుమామిలా అంబేద్కర్ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం దళిత సంఘాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం పోరుమామిళ్లల మండల ప్రధాన కార్యదర్శి ఎస్ వీరయ్య అధ్యక్ష వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ కాశినాయన మండలం సావిసెట్టిపల్లె గ్రామానికి చెందిన ఎంబడి పోలయ్య దళిత యువకుడు గత ఏడు సంవత్సరాల నుంచి వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులుగ పనిచేస్తున్నారు, కాశినాయన మండలం అక్కెంగుండ్ల రెవిన్యూ పొలంలో స్థానికులకు ఎకరం భూమి ఇవ్వకుండా హైదరాబాద్,బెంగుళూరు ఇతర ప్రాంతాలకు చెందిన స్థానికేతరులకు ప్రభుత్వ భూములను వందల ఎకరాలు రెవెన్యూ యంత్రాంగం అప్పజెప్పింది,ఆ భూములన్నీ స్థానిక పేదలకు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 2016 నుండి పేదలను చైతన్యపరచి భూపోరాటం చేపట్టి పేదలకు ప్రభుత్వ భూములను పంచడం లో యంబడి పోలయ్య చురుకైన పాత్ర పోషించారు, బసన్నపల్లి గ్రామానికి చెందిన భూ కబ్జా దారుడైన శ్రీనివాసులు అక్కింగుండ్ల,సావిశెట్టిపల్లె, కత్తెర గండ్ల, ఇటుకలపాడు రెవెన్యూ గ్రామాలలో దాదాపు300 ఎకరాలు పైగా ప్రభుత్వ భూములను బినామీ పేర్లతో భూములపొందినాడు ఆ భూములను పేదలకు ఇవ్వాలని భూపోరాటం చేపట్టిన సందర్భంలో శ్రీనివాసులు పోలయ్య గడ్డపారతో దాడి చేశారు తిరిగి పోలయ్య పైనే తప్పుడు కేసులు నమోదు చేసినారు, అదేవిధంగా అక్కెంగుండ్ల రెవెన్యూ పొలంలో భూకబ్జాదారులు ప్రభుత్వ భూములను దున్నకుండా ట్రాక్టర్లను జెసిబి యంత్రాలను అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు అప్పజెప్పితే భూకబ్జా దారులు రాజకీయ,ఆర్థిక అండదండలతో పోలీసులు ద్వార పోలయ్య పైనే తప్పుడు కేసులు పెట్టినారు, స్థానిక సంస్థల ఎన్నికలలో సావిశెట్టి పల్లె గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎస్సీ రిజర్వేషన్ ఎన్నికల అధికారి ప్రకటించారు ఆఎన్నికల లో సర్పంచ్ అభ్యర్థిగా పోలయ్య పోటీ చేయటం జరిగింది, దీనినీఅధికార పార్టీ మండల నాయకులు ఏకగ్రీవం చేసుకోవాలని నామినేషన్ చేల్లకుండా స్థానిక ఎన్నికల అధికారితో ప్రకటింపజేశారు, ఆ తర్వాత రాజంపేట సబ్ కలెక్టర్ గారు సర్పంచ్ గా పోటీ చేయవచ్చు అని డిక్లరేషన్ ఫారం ఇవ్వడం జరిగింది ఎన్నికలు ప్రశాంతంగా జరిగిన ఏకగ్రీవం కాలేదనీ 20లక్షల రూపాయలు నష్టపరిచినారని దృష్టిలో పెట్టుకొని కక్షతో వెంటనే కేసునమోదుచేస్తే అనుమానం వస్తుందని, నేడు పోలీసుల చేత పోలయ్య మీద రౌడీ షీటర్ కింద కేసునమోదు చేయటం అత్యంత దుర్మార్గం అని అన్నారు. రౌడీషీటర్ నమోదు చేయాలంటే సుప్రీంకోర్టు హైకోర్టు కొన్ని నిబంధనలు పాటించాలని పోలీసులకు సూచించడం జరిగింది. హత్యలు అత్యాచారాలు చేసే వారి పైన ఎర్రచందనం స్మగ్లర్ల పైన ఎన్నికలలో ఓటర్లను బెదిరించి రిగ్గింగులకు పాల్పడే వారిపైన రౌడీషీటర్లు నమోదు చేస్తారు ప్రజాసంఘాలలో ప్రజా సమస్యల పైన పనిచేసే నాయకుల పైన మూడు నాలుగు కేసులు ఉన్నాయని పోలయ్య పైన రౌడీషీటర్ నమోదు చేయడం అన్యాయం అన్నారు,దళిత యువకుడు పోలయ్య పైన పెట్టిన అక్రమ రౌడీషీటర్ కేసు ను వెంటనే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు, లేనియెడల ప్రజల్లో ప్రభుత్వాన్ని పోలీసుల చర్యను ఎండగడతామన్నారు, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కలసపాడు మండల ప్రధాన కార్యదర్శి నగిలి గురయ్యా, ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక కాశినాయన మండలం అధ్యక్షుడు చిన్న గురప్ప, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యు లు ప్రవీణ్, వ్యవసాయ కార్మిక సంఘం కాశి నాయన మండల నాయకులు పోలయ్య సుబ్బారావు, బి కోడూరు మండల సిపిఐ నాయకుడు ప్రసాద్ రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ఏపీ ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడపలో జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యదర్శిల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు పాదయాత్రలో భాగంగా ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ సిపిఎస్ రద్దుచేసి ,ఓపీఎస్ అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన వారంలోపే సిపిఎస్ ను రద్దు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి గారు నాలుగు సంవత్సరాలు గడిచిన తర్వాత సిపిఎస్ రద్దుచేసి జిపిఎస్ ను ప్రవేశపెట్టి క్యాబినెట్ ఆమోదం కూడా పొందడం జరిగిందన్నారు .అయితే ఉద్యోగ ఉపాధ్యాయుల నుంచి ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ఉండేటువంటి పాత పింఛన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలని కోరుచున్నారు. ప్రభుత్వము ఆమోదం తెలిపిన జిపిఎస్ విధానాన్నికి వ్యతిరేకంగా ఏపీ ఎస్టిఎఫ్ దశలవారీగా పోరాటం చేయాలని రాష్ట్ర శాఖనిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈరోజు ఈరోజు నల్ల బ్యాడ్జిలతో భోజన రామ సమయంలో పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన తెలియజేశారు. 23 వ తేదీన జాతీయ నాయకుల విగ్రహాలకు పాత పింఛన్ విధానము కావాలని వినతిపత్రం అందించడం జరుగుతుందన్నారు. 24వ తేదీ కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఓ పి ఎస్ అమలు చేస్తామని అధికారంలోనికి వచ్చినటువంటి ప్రభుత్వము దానిని పక్క పెట్టి జిపిఎస్ తేవడం ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఓ పి ఎస్ ను అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వము స్పందించకపోతే కలిసి వచ్చే ఉపాధ్యాయ సంఘాలతో ఉద్యమ కార్యాచరణ ప్రకటించి పాత పింఛన్ సాధించేంత వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ పోరాటాల్లో ఉద్యోగ ఉపాధ్యాయులందరి విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఎఫ్ వైయస్సార్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర, జిల్లా కార్యదర్శులు మదన్మోహన్ రెడ్డి శ్రీరామ్, సలాం, ఎల్.వి రవిశంకర్, సాగర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగేళ్ళ లో ఎన్ని ఉద్యోగాలూ భర్తీ చేశారో చెప్పాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి ద్రవిడ సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం రారా గ్రంథాలయంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న 2 30 000 ఉద్యోగాలు భర్తీ చేస్తామని అందుకోసం ప్రతి సంవత్సరం జనవరిలో ఉద్యోగ ప్రకటనల కాలపట్టిక (జాబ్ క్యాలెండర్) ప్రకటిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారు కానీ ఈ నాలుగేళ్ల కాలంలో ఎన్ని జాబ్ క్యాలెండర్లు ఇచ్చారో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో తెల్ల కాగితంపై రాసి ఇవ్వాలన్నారు. ఏపీపీఎస్సీ ద్వారా 4594 మాత్రమే భర్తీ చేసింది కానీ ఖాళీగా ఉన్న ఏపీపీఎస్సీ గ్రూప్ 1,2,4 తోపాటు ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్, ఇంజనీరింగ్, ఉపాధ్యాయులు, వివిధ కళాశాల అధ్యాపకులు విశ్వవిద్యాలయ అధ్యాపకులు , వంటి ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీకి చర్యలు చేపట్టకుండా నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు అంతేకాకుండా పదవీ విరమణ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచి నిరుద్యోగులను నట్టేట ముంచిందన్నారు. అన్ని బటన్లు నొక్కుతున్నారు తప్ప ఉద్యోగాలు భర్తీ చేసే బటన్ మాత్రం ఎందుకు నొక్కలేదో జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగుల కు సమాధానం చెప్పాలన్నారు ఏపీపీఎస్సీ గ్రూప్ 1,2, మరియు 4 తోపాటు వివిధ శాఖల లోని ఖాళీలను భర్తీ చేయాలని, మెగా డీఎస్సీ విడుదల చేసి ఖాళీగా ఉన్న 55 వేల ఉపాధ్యాయ, కళల నైపుణ్యత, సంగీత ఉపాధ్యాయులు ఉద్యోగాలూ భర్తీ చేయాలని,గ్రామ వార్డు సచివాలయాలలో ఖాళీగా ఉన్న 20వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని, కళాశాలల విశ్వవిద్యాలయ అధ్యాపక ఉద్యోగాలు భర్తీ చేయాలని,వివిధ శాఖలలోని ఇంజనీరింగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రాథమిక (ప్రిలిమ్స్) ప్రధాన (మెయిన్స్) పరీక్ష విధానం రద్దుచేసి ఒకే పరీక్ష నిర్వహించాలి ,నెగిటివ్ మార్క్ లు పెట్టవద్దనీ,ఏపీపీఎస్సీ ఇతర ఉద్యోగ నియామక పరీక్షల ప్రశ్న పత్రాలు తెలుగును ప్రామాణికం చేసుకొని తయారు చేయాలని ,వయోపరిమితి 45 సంవత్సరాలకు పెంచాలన్నారు.

రాష్ట్రంలోని ఖాళీ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయకపోతే తిరుగుబాటు తప్పదని ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బి దస్తగిరి, కార్యనిర్వాహక కార్యదర్శి పి.పవన్, జిల్లా సహాయ కార్యదర్శి కె బ్రహ్మం, ఉపాధ్యక్షులు యన్ కె మైనుద్దీన్, నాగార్జున, సంజీవ్ పాల్గొన్నారు.

రిమ్స్‌లోని పలు విభాగాలను పరిశీలించిన కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ర రిమ్స్ హాస్పిటల్ నందు క్యాన్సర్ కేర్ హాస్పిటల్, క్రిటికల్ కేర్ హాస్పిటల్ నిర్మాణ పనులను రిమ్స్ ఐపి విభాగము పురుషుల విభాగము వార్డ్ స్కానింగ్ విభాగముల యొక్క డాక్టర్లు ఏపీ ఎంఎస్ఐడిసి అధికారులతో కలిసి పరిశీలించారు. క్యాన్సర్ కేర్ హాస్పటల్ విమాన పనులలో భాగంగా బిల్డింగ్ యొక్క డిజైన్లను పరిశీలిస్తూ ప్రతిరోజు చేయవలసిన పనుల యొక్క పట్టికలను పరిశీలించారు. క్రిటికల్ కేర్ హాస్పిటల్ నిర్మాణ పనులలో భాగంగా పనులను నాణ్యతా లోపాలు లేకుండా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని అనంతరం ఐటీ విభాగ నందు పేషెంట్ల యొక్క ఆన్లైన్ రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించారు. పురుషుల విభాగ వార్డ్ ను పరిశీలిస్తూ ఓపి రిజిస్ట్రేషన్ లను క్రమబద్ధతిలో నమోదు చేయు విధముగా చర్యలు తీసుకోవాల్సిందిగా డాక్టర్లకు సూచించారు. స్కానింగ్ విభాగం నందు ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీకి తప్పనిసరిగా స్కానింగ్ తీసి వారికి రిపోర్ట్ అందజేయు విధంగా చర్యలు తీసుకోవాలని స్కానింగ్ మిషన్ యందు ఏదైనా లోపాలలో ఉన్న యెడల వెంటనే వాటిని పరిష్కరించి విధముగా చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులకు ఆదేశించారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కమీషనర్: కడప నగర పాలక సంస్థ కమిష నర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ మధ్యాహ్న విసిట్లో భాగంగా ఖాదర్ ఖాన్ మసీదు స్ట్రీట్ లోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రం నందు రిజిస్టర్లను పరిశీలించారు అక్కడి వసతులను పరిశీలిస్తూ పలు మార్పులను చేసుకోవలసినదిగా అక్కడి సిబ్బందికి సూచించారు. . చిన్నారుల కు విద్యాబోధన అందు పాటల రూపంలో లేదా వారికి ఇంట్రెస్టిం గ్ గా ఉన్న విషయాల గూర్చి వివరించాలని అక్కడి సిబ్బందికి ఆదేశించారు. అక్కడి పిల్లలకు మధ్యాహ్న భోజనం నందు పౌష్టిక ఆహారం అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు.

టీడీపీ బీసి సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ నిరసిస్తూ పదవ రోజు కమలాపురం నియోజక వర్గంలోనితెలుగుదేశంబీసి సంఘం నాయకులు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు ఈ రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపేందు కు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి. హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం కోసం మా నాయకుడిని అరెస్టు చేశారని ఆయన పేర్కొన్నారు కడప జిల్లాఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి వచ్చిన పోలీసులను అరెస్ట్ చేయకుండా రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘా తం కలుగుతుందని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజుల్లో తెలిసిం దన్నారు. నేడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం దారుణం అన్నారు. గ్రామంలోని ప్రతి తెలుగు దేశం అభిమాని అభిమానులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు అని ఆయ న తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పార్టీ మళ్లీ అధికారంలోకి రాదని చంద్రబాబు నాయుడు సభలకు, లోకేష్ కు వచ్చే ప్రజాదరణ ఓర్వలేకే తమ నాయకుని అక్రమంగా అరెస్ట్ చేశారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయంతో ఢంకా మోగిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల బిసి మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూములకు రక్షణ కల్పించాలి : సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని తిరుగుడుపల్లి దళితవాడకు చెందిన భూములకు రక్షణ కల్పించాలని ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. గురువారం వై కోట గ్రామపంచాయతీ పరిధిలో క్షేత్రస్థాయిలో దళితుల భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం 6 వ విడత భూ పంపిణీ కార్యక్రమం లో తిరుగుడుపల్లి దళితులకు పట్టాలు ఇచ్చారన్నారు. 1682 సర్వే నెంబర్ లో 2 ఎకరాల 92 సెంట్లు కటారి నర్సయ్య భార్య కటారి అచ్చమ్మ పేరుతో డీకేటి పట్టా పాస్ బుక్కులు ఇచ్చారన్నారు. వీరి భూమిలో 20 సెంట్లు భూమిని అడపాల వెంకటసుబ్బయ్య, ఈశ్వరయ్య అన్నదమ్ములు ఆక్రమిం చడమే కాకుండా కటారి నరసయ్య కుటుంబంపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. భూ ఆక్రమణ పై కటారి నరసయ్య కుమారుడు అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు వచ్చి భూమిని సర్వే చేసి 20 సెంట్లు భూమి ఆక్రమణకు గురైందని నిర్ధారించారు. దౌర్జన్యంగా ఆక్రమించిన అడపాల వెంకటసుబ్బయ్య, ఈశ్వరయ్య అన్నదమ్ములు వినకుండా కటారి నరసయ్య కుటుంబం పైకి చంపుతామంటూ దౌర్జన్యంగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. దళితులపై దౌర్జన్యం చేస్తున్న వెంకటసుబ్బయ్య ఈశ్వరయ్య ఆక్రమించిన భూమిని స్వాధీనం చేసుకుని అన్నదమ్ముల పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించి, కటారి నరసయ్య కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కటారి నరసయ్య కుటుంబానికి అండగా నిలబడి ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు.

ఘనంగా బొజ్జ గణపయ్యకు వీడ్కోలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం ఎన్ జి ఓ కాలనీ లో ఐదు రోజులపాటు భక్తులతో విశేష పూజలు అందుకున్న లంబోదరుడి నిమజ్జనం శుక్రవారం కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో భక్తుల ఆనందోత్సవాల మధ్య, ఇంపైన డీజే శబ్దాల మధ్య, యువత కేరింతలతో, మిరమిట్లు గొలుపే బాన సంచా పేలుళ్ల తో సంబరంగా నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. గత ఐదు రోజులుగా వినాయకుడు నగర వాసులను విశేషంగా అలరిం చాడు. వేలాదిగా భక్తులు స్వామి నీ దర్శించుకున్నారు. సాంస్కృ తిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా అలరించాయి. నిమజ్జ నం సందర్భంగా స్వామి వారి లడ్డు వేలం లో ముత్తరాజు పల్లి కు చెందిన ఓబుల్ రెడ్డి కి డిప్ ద్వారా లభించింది. అనం తరం వేలాదిగా చేరివచ్చిన భక్తులకు భారీగా అన్న ప్రసాదం వితరణ చేశారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

27న కలెక్టరేట్ వద్ద వామపక్షాల నిరసన

విశాలాంధ్ర-కడప రూరల్ : విద్యుత్ చార్జీల పెంపుదలను, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని నిరసిస్తూ ఈనెల 27న కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపడుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామ్మోహన్‌లు పేర్కొన్నారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాదయాత్రలో కరెంటు చార్జీలు పెంచబోమని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. విద్యుత్ చార్జీల పెంపుతో సామాన్య, మధ్యతరగతి వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిశ్రమలు మూతపడు తున్నాయని విమర్శించారు. వ్యవసాయ పంపుసెట్లకు, ఇళ్లకు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లు పెద్ద కుంభకోణం అని, బిగించడంను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టబోమని కేంద్ర ప్రభుత్వా నికి తెగేసి చెబితే జగన్ ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ చెప్పినట్లు చేస్తున్నారని మండిపడ్డారు. ఆదానితో సహా వివిధ కార్పొరేట్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలిక, ప్రమాదకర ఒప్పందాలు చేసుకుంటూ ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని ధ్వంసం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. విద్యుత్ ట్రూ అప్,సర్దుబాటు చార్జీలు, విద్యుత్ సుంకం రద్దు చేయాలని, వడ్డీ భారాన్ని విని

యోగ దారులపై వేసే ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి తిరస్కరించాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ను కొనసాగిం చాలని, విద్యుత్ ప్రైవేటీకరణను విడనాడాలని, స్మార్ట్ మీటర్లను బిగించొద్దని డిమాండ్ చేస్తూ 27న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి యస్ వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, సి సుబ్రహ్మణ్యం, ఓబయ్య, సిపిఎం నాయకులు బెల్లం మనోహర్, చంద్రారెడ్డి, డిఎం ఓబులేష్ పాల్గొన్నారు.

పురపాలికలో డ్రైడే

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని రాణి వనం ప్రాంతంలో శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమలాపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్షుమయ్య ఆ ప్రాంతంలోని ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజలతో నేరుగా చర్చించారు. పరిసరాలను నివాస గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వృద్ధికి అడ్డుకట్ట వేయాలని సూచించారు. తాగునీటిని రోజుల తరబడి నిల్వ ఉంచుకోకూడదని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ఓబులేసుతో పాటు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రికార్డింగ్ డ్యాన్స్‌లు నిషేధం : సీఐ ఈశ్వరయ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వినాయక చవితి పర్వదినం నేపథ్యంలో గణేషుడి నిమజ్జనాల సమయంలో రికార్డింగ్ డ్యాన్స్‌లు, డీజే సౌండ్ సిస్టమ్ వంటి వాటిని నిషేధించినట్లు సీఐ ఈశ్వరయ్య స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన పోలీసు స్టేషన్ ఆవరణంలో గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిమజ్జన ప్రక్రియ శాంతియుత వాతావరణంలో,భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపు కోవాలని సూచించారు. ఎలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా కమిటీల నిర్వాహకులదేనని గుర్తుచేశారు. సమావేశంలో ఎస్ఐ కృష్ణంరాజ్ నాయక్ కూడా పాల్గొన్నారు.

యువకులచే బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర -వల్లూరు : వల్లూరు మండలంలోని ఉన్నత పాఠశాల నందు వినాయక చవితి పురస్కరించుకొని యువకులచే బండలాగుడు పోటీలు నిర్వహించారు. సాధారణంగా ఉత్సవాలలో వృషభ రాజులచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తా రు. కానీ ఇక్కడ అందుకు భిన్నంగా వినూతనంగా ఆలోచించిన వినాయక చవితి కమిటీ నిర్వాహకులు యువకులచే బండ లాగుడు పోటీలను నిర్వహించారు. జిల్లాలోనే తొలిసారిగా మనసులచే బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక చవితి కమిటీ సభ్యులు జి.విశ్వనాథరెడ్డి, ఐ.వెంకట సుబ్బారెడ్డి, కే.సుబ్బరామిరెడ్డి, కే.సురేష్ రెడ్డి, ఎన్ జోగిరెడ్డి, డి.భాస్కర్ రెడ్డి, ఎన్.భాస్కర్ రెడ్డి, పి.ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి సెలక్షన్లు

విశాలాంధ్ర-జమ్మలమడుగు : విద్యార్థులకు 2023 సంవత్సరానికి గాను నూతన విద్యార్థులందరికీ ఎన్సిసిలో సెలెక్ట్ చేయడం జరిగింది 30 ఆంధ్రా బెటాలియన్ నుంచి జె సి ఓ రాజేంద్ర చౌదరి హవల్దార్ గురు ఇగ్బాల్ సెలక్షన్ల ప్రక్రియను కొనసాగించారు. మొదట దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించి ఎత్తు బరువు వాటి అనేక అంశాలను పరిగణలోనికి తీసుకొని విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. కార్యక్రమంలో కరస్పాండెంట్ పాల నాగేశ్వర్రెడ్డి మాట్లాడుతూ ఎన్సిసి అన్నది దేశ భవిష్యత్తుకు మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ఒక మంచి స్థానం అని ఎన్సిసిని ఉపయోగించుకొని అనేక మంది విద్యార్థులు ఆర్మీలో జాబ్ సంపాదించడం మా కళాశాలకు గర్వకారణమని ఎన్సిసిని కొనియాడారు. ఈ సందర్భంగా అగ్నిపత్ లో సెలెక్ట్ అయిన విద్యార్థులు అందరినీ అభినందించారు. కార్యక్రమంలో సాయిపమేశ్వర డిగ్రీ కళాశాల ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ రాజు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు జరిగింది.

రెడ్ల ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కొండాపురం: ఈనెల 24వ తేదీన పులివెందులలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రెడ్ల ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయాలని రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఒంటెద్దు రామలింగారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం పులివెందులలోని ఇస్లాంపురం సమీపంలోని ఎస్ఎస్‌బి గార్డెన్స్ నందు జరిగే ఈ కార్యక్రమం నందు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెడ్డి సోదరులు పాల్గొం టారని అన్నారు. ఇక్కడ ముఖ్యంగా రెడ్డి జాతి యొక్క శ్రేయస్సును ప్రోత్సహించడం, జాతి హక్కులు ప్రయోజనాలను కాపాడుకోవ డం, రెడ్డి జాతి పిల్లల అభ్యున్నతికి ఆర్థికతోడ్పాటుకై సుదీర్ఘంగా చర్చించడం జరుగుతుందని అన్నారు. కావున రెడ్డి సోదరులు పెద్దఎత్తున పాల్గొని రెడ్ల ఐక్యత ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

స్థానిక సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం: కలెక్టర్

సిద్దవటం మండల రెవెన్యూ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర- సిద్ధవటం: గ్రామ స్థాయిలోని సమస్యలను.. మండల స్థాయిలోనే అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులకు సూచించారు. శుక్రవారం సిద్దవటం మండల తహసీల్దార్ కార్యాలయంలో.. మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు.. జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కడప ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డిలు.. హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు.. గ్రామ స్థాయి సమస్యలు.. మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా.. మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలంలో.. "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా.. ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం మొత్తం సిద్దవటం మండలం చేరుకోవడం జరిగిందని ఈ ప్రాంత ప్రజలందరూ "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారు.. వెంటనే వారి పరిధిలోని సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు సమర్పించిన అర్జీలకు అందించే పరిష్కార నివేదికలు.. స్పష్టంగా ఉండాలని.. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని విన్నవించిన పాత్రికేయులు: సిద్దవటం మండల కేంద్రంలో తమకు నివేశ స్థలాలు కేటాయించాలని.. మండల పాత్రికేయులు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుకు అర్జీ ద్వారా విన్నవించారు. అందుకు ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి స్పందిస్తూ.. మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఏకుల రాజేశ్వర్ రెడ్డి, మాధవరం-1, 2 ఎంపీటీసీలు దేరంగుల శివయ్య, లక్ష్మి రెడ్డి, స్థానిక సర్పంచ్ బావనాసి ఓబులయ్య, సిద్దవటం పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిపియస్ వద్దు ..ఓపిఎస్ ముద్దు

విశాలాంధ్ర- సిద్ధవటం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , సిద్ధవటం , ఎగువపేట నందు ప్రభుత్వం ఉద్యోగుల మీద బలవంతంగా అమలు చేయబోతున్న జీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని , ఫ్యా ప్టో రాష్ట్ర శాఖ ఉద్యమం పిలుపు మేరకు ఫ్యా ప్టో కడప జిల్లా భాగస్వామ్య సంఘం బి టి ఎ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరి కొండయ్య ఆధ్వర్యంలో హై స్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ,బోధనేతర సిబ్బంది అందరు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యా డ్జీలతో నిరసన తెలియజేశారు. సి పి ఎస్ రద్దు, ఓ పి ఎస్ ముద్దు",. "జి పి ఎస్ అసలు వద్దు" అంటూ నినాదాలు చేశారు.

వికలాంగుల పెన్షన్లు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ నేలలో కొత్తగా విడుదలైన వికలాంగుల పెన్షన్లు కడప నగరపాలక సంస్థ పరిధిలో కొంతమంది సచివాలయ సిబ్బంది లబ్ధిదారులతో వేలిముద్రలు వేయించుకొని డబ్బులు ఇవ్వకుండా కాజేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి కేసి. బాదుల్లా విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో కొత్తగా వికలాంగుల పెన్షన్లు ఆలస్యంగా రావడం జరిగిందని వాటిని కొంతమంది సచివాలయ అడ్మిన్లు, వెల్ఫేర్ కార్యదర్శులు చేతివాటం ప్రదర్శించి లబ్దిదారులకు వచ్చే నెల నుంచి పెన్షన్ మంజూరు అయిందని వేలి ముద్రలు తీసుకొని డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన సంఘటనలు కడప నగరపాలక సంస్థ పరిధిలోని 49/2 సచివాలయంలో జరిగిందని దీనిపై నగరపాలక సంస్థ కమిషనర్ సమగ్రమైన విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగా మంజూరైన పెన్షన్లను సచివాలయాల వద్ద బహిర్గతం చేయాలని కోరారు.

సీపీఎస్ రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలు ఎస్టియు నాయకులు నిరసన

విశాలాంధ్ర - మైదుకూరు : రాష్ట్ర ఫ్యాప్టో సంఘ పిలుపుమేరకు సిపీఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను మాత్రమే అమలు చేయాలని స్థానిక పాఠశాలలు జడ్పీహెచ్ఎస్ (బాలుర,బాలికలు మరియు ఉర్దూ) మైదుకూరులో ఎఫ్ఏపిటిఓ జిల్లా ఆర్థిక కార్యదర్శి మరియు ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి యాపరాలా వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వ పెద్దలు గతంలో పాదయాత్ర చేస్తున్న సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు అనేక రకాలైన హామీలు ఇవ్వడం వాటిలో ప్రధానమైన హామీ సిపిఎస్ ను గురించి మాట్లాడుతూ మాట తప్పను మడమ తిప్పను నేను అధికారంలోనికి వచ్చిన వారంలోగా సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ అమలు చేస్తానని తెలియజేసినారు. కానీ మన ఫ్రెండ్లీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరములు దాటినది ఇంతవరకు సిపిఎస్ ను రద్దు చేయకుండా దాని స్థానంలో జిపిఎస్ ను మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఉద్యోగ ఉపాధ్యాయులకు అంటగట్టడం చాలా దారుణ మన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని హెచ్చరిస్తూ ఉపాధ్యాయులకు రావలసిన పాత బకాయిలను కూడా వెంటనే నిధులు విడుదల చేసి జమ చేయాలని, అలా చేయని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమాలు, చలో విజయ వాడ లాంటి కార్యక్రమాలు మరల పునరావృతం అవుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలియచేస్తున్నా ను. ఈ కార్యక్రమంలో ఎస్టియు సీనియర్ నాయకు లు జి.రామమోహన్, మీసాల మునెయ్య ,సూర్యనారాయణ రెడ్డి దశ శ్రీనివాసులు సురేంద్రనాయక్ బాలగంగాధర్, ఎస్టియు మహిళా నాయకురాలు స్వర్ణలత మేడమ్ మరియు ఎస్టిఎఫ్ నాయకులు ఆవుల శ్రీనివాసులు మొదలైన వారు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్ అంధకారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కెఎస్ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో, కళాశాల యాంటీ ర్యాగింగ్, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్, యాంటీ సెక్సువల్ హెరాస్మెంట్, ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగం వారి సంయుక్త అధ్వర్యంలో బీ.టెక్ విద్యార్థిని, విద్యార్థులకూ ఇండక్షన్ ప్రోగ్రామ్ లో బాగంగా ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జె. ప్రభాకర్ ప్యానల్ లాయర్ కడప వారు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ర్యాగింగ్ కు పాల్పడడం వల్ల కలిగే పరిణామాలు, చట్టపరమైన శిక్ష, చర్యలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సోదరభావంతో, స్నేహ భావంతో మెలగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్రఓబుల్ రెడ్డి (నాని) ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ పి.ప్రేమ కుమార్ హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతులు, కన్వీనర్ డాక్టర్ ఐ శ్రీవాణి, యాంటీ రాగింగ్ కమిటీ సమన్వయకర్త దుర్గాప్రసాద్, ప్రోగ్రాం కార్య నిర్వాహకులు జి రాధా, అధ్యాపక సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సభాసంప్రదాయాలకు టీడీపీ తిలోదకాలు : చైర్మన్ హర్షవర్ధన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర అసెంబ్లీలో విపక్ష టీడీపీ సభ్యులు వ్యవహరిస్తున్న తీరు అప్రజాస్వామికమని సభా సాంప్రదాయాలకు తిలోదకాలిస్తూ వారి వైఖరి కొనసాగుతోందని ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్ష వర్ధన్ రెడ్డి దుయ్యబట్టారు. శుక్రవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ విలువైన సభా సమయాన్ని రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై చర్చించేందుకు కాకుండా అరుపులు, కేకలతో స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టి అల్లరి చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వాస్తవానికి విపక్ష సభ్యులు ప్రజా సమస్యలను అసెంబ్లీ వేదికగా చర్చించడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేయాల్సి ఉందని ఆయన గుర్తుచేశారు. బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా పాలకపక్షానికి తగు సలహాలు, సూచనలు ఇవ్వాలే తప్ప గందరగోళం సృష్టిస్తూ విలువైన సమయాన్ని వృధా చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మహ్మద్ ఆలీ, కోఆప్షన్‌సభ్యులు మహ్మద్‌రఫీ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - చెన్నూరు : కడప కర్నూలు జాతీయ రహదారిలో చిన్నమాచపల్లి వద్ద శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాసరెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చెన్నూరు మైనార్టీ కాలనీకి చెందిన జావేద్ (35) తన పనుల నిమిత్తమై కడపకు వెళ్లి తిరిగి వస్తుండగా కడప నుండి మైదుకూరు వైపు వెళుతున్న ఇన్నోవా కారుకు, బైక్ లో వస్తున్న జావేద్ ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో జావిద్ అక్కడికక్కడే మృతి చెందాడని, పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

రైతు భరోసా కేంద్రాలలో పంపిణీకి ఎరువులు సిద్ధం

విశాలాంధ్ర - కమలాపురం : రబీ సీజన్‌కు గాను కావలసిన ఎరువులు రైతు భరోసా కేంద్రాలలో సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిని ఎం. సరస్వతి తెలిపారు. మండలం లోని రైతుభరోసా కేంద్రాలలో అందుబాటులో కలవు. డీఏపీ ఎరువులు 56 మెట్రిక్ టన్స్, యూరియా 43.2 మెట్రిక్ టన్స్, 20-20-0-13 23.5 మెట్రిక్ టన్స్,14-35-15 5 మెట్రిక్ టన్స్ మండల పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. పైన తెలిపిన ఎరువులు కావాల్సిన రైతులు మీ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో తీసుకోగలరని సూచించారు. అనంతరం మండలంలోని చదిపిరాళ్ల గ్రామంలో వరి పంటలో తొమ్మిదవ వారం పొలంబడి పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసయాధికారి మాట్లాడుతూ పంట పర్యావరణ పరిశీలనను వివరించారు. వాతావరణాన్ని బట్టి పురుగు మందులు పిచికారి చేయాలి వర్షా భావ పరిస్థితులు ఉన్నట్లయితే పురుగు మందులు పిచికారి చేయరాదు అని తెలిపారు. రైతులకు బృంద విన్యాసాలు చేయించడం జరిగినది.పొలం బడి కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మమత, వెంకట కృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు. యర్రగుడిపాడు గ్రామంలో ఈ క్రాప్ నమోదు చేసిన పంటలను సూపర్ చెక్ రికార్డులను తనిఖీ నిర్వహించారు.

11వ రోజు దీక్షలో టీడీపీ నేతలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ప్రొద్దుటూరు నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 11వ రోజు దీక్షలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ జబీవుల్లా, టీడీపీ బీసీ దేవాంగ సాధికారకమిటీ రాష్ట్ర సభ్యుడు అంపావతిన నాగసుబ్బరాయుడు, సీవి మధుబాబు, దేవాంగ సాధికార కమిటీ జిల్లా కన్వీనర్ పాల సుబ్బరాయుడు, పద్మశాలీ సాధికార కమిటీ జిల్లా కన్వీనర్ రెడ్డి మౌనికలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామిక చర్య అన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో ప్రజల్లో వ్యతిరేకత రోజురోజుకు పెరుగుతుందన్నారు. ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేసును తెరమీదకు తీసుకువచ్చి ప్రాధమిక ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేయడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. చంద్రబాబుపై ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులను ఉపసంహరించుకునేంత వరకు ఉద్యమం ఆగదని తెలిపారు. వీరికి మద్దతుగా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, కొత్రపాడు సర్పంచ్ ధనిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, మాజీ కౌన్సిలర్ పాణ్యం సుబ్బరాయుడు, 14వ వార్డు మస్తాన్‌గోలె, కుమ్మరిపల్లె శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ విలువలను స్పీకర్ కాపాడాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : గౌరవ అసెంబ్లీ సభ్యులు సభ యొక్క విలువలు కాపాడాలనీ, ఈ విషయంలో గౌరవ స్పీకర్ గారు కఠినంగా వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వై విష్ణు ప్రీతమ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిన్నటి రోజున అసెంబ్లీలో సభ్యులు అనుసరించిన తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సభలో ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఏ విధంగా ముందుకు పోవాలో చర్చించాలి కానీ ఇలా ఒకరిపై ఒకరు తిట్టుకొని సభ విలువలను తుంగలోకి తొక్కడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వైఎస్ఆర్సిపి, టిడిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీ లో గొడవ పడడం ద్వారా మీరు ప్రజలకు ఏం తెలియజేయాలను కుంటున్నారని విమర్శించారు. రాజకీయాల్లోకి రావాలనుకునే ఎంతో మంది యువతకు ఆదర్శంగా ఉండి సభా విలువలను కాపాడాల్సిన మీరు ఇలా అసెంబ్లీలో కూర్చుని తిట్టుకునే కొట్టుకునే వరకు వెళ్లారంటే అది రాష్ట్ర అభివృద్ధికి మంచిది కాదని ఆయన గుర్తు చేశారు. స్పీకర్‌ని నిష్పక్షపాతంగా పార్టీలక తీతంగా సభా మర్యాదలు పాటించని సభ్యుల పైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెన్నపూస మధు రెడ్డి పాల్గొన్నారు.

గురజాడ అడుగుజాడ అందరికీ ఆదర్శం

విశాలాంధ్ర - వేంపల్లి: గుర జాడ అప్పారావు అడుగు జాడ అందరికీ ఆదర్శమని పిసిసి మీడియా చైర్మన్ తులసి రెడ్డి పేర్కొన్నారు పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం గురజాడ అప్పారావు 161వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడు తూ దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న అమూల్యమైన సందేశాన్ని అందించిన గొప్ప వైతాళికుడు అప్పారావు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన గణేష్ నిమజ్జన వేడుకలు

విశాలాంధ్ర -వేంపల్లి: వేంపల్లి మండల వ్యాప్తం గా నిర్వహించిన గణేష్ నిమజ్జన వేడుకలు శుక్రవారం ఘనంగా ముగి శాయి. వినాయక చవితి పర్వదినం పురస్కరించు కుని వేంపల్లి మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో వినాయక ప్రతిమలను నెలకొల్పి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. చివరి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వినాయకుడిని ఊరేగింపుగా ఏటికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చిన్నారులు పెద్దలు అందరూ ఐక్యతతో రంగులు జలగుంటూ డప్పు వైద్యాలతో కేరింతలతో వినాయకుడిని పాపాగ్ని నదిలో నిమజ్జనం చేశారు.

12 కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర -పులివెందుల: లింగాల మండలం ఎగువపల్లి కి చెందిన సుమారు 12 కుటుంబాలు శుక్రవారం టిడిపిలో చేరాయి. అమేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో వారందరూ టిడిపి కండువాలు కప్పుకున్నారు. టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఎంతో ఆకర్షణీయంగా నిలిచిందని. అలాగే చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని టిడిపిలో చేరినట్లు వెల్లడించారు. టిడిపిలో చేరిన వారిలో హర్షవర్ధన్ రెడ్డి, దినేష్ కుమార్, బ్రహ్మానంద రెడ్డి, ఆదికేశవరెడ్డి, చరణ్, విజయవర్ధన్, కులయప్ప తదితరులు ఉన్నారు. లింగాల మండల వ్యాప్తంగా మరిన్ని కుటుంబాలు టిడిపిలో చేరుతాయని ఆ పార్టీ వర్గీయులు ఈ సందర్భంగా వెల్లడించారు.

నారా భువనేశ్వరి, బ్రాహ్మణీలకు తిరుమల ప్రసాదం అందించిన ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజమండ్రిలో చంద్రబాబు సమీమణి నారా భువనేశ్వరికి మరియు నారా బ్రహ్మణీలను టీడీపీ నియో జికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి కలిసి తిరుమల శ్రీవారి ప్రసాదంను అందచేశారు. చంద్రబాబు జైలు నుంచి విడుదల కావాలని మొక్కుతో ప్రొద్దుటూరు నుంచి తిరుమలకు 8రోజుల పాటు కాలినడక యాత్ర చేసి వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని శుక్రవారం రాజమండ్రిలో వారిని కలిసి ప్రసాదం అందించారు. అనంతరం రాజమండ్రిలో నారా భువనేశ్వరి క్యాంప్ సైట్ వద్ద చంద్రబాబుకు మద్దతుగా "నేను సైతం..బాబు కోసం" అంటూ సంతకం చేసి మద్దతు పలికారు. బాబుకు అన్నివర్గాల ప్రజలు మద్ధతు పలుకుతున్నారని అన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: గ్రామాలలో విఘ్నేశ్వర స్వామి గత 5రోజుల నుండి ప్రత్యేకంగా పూజలు అందుకొని, పలు సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామాలలో అంగరంగా వైభవంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మండల కేంద్ర పరిధిలోని ప్రభునగర్, కొత్తూరుతో పాటు వివిధ గ్రామాలలో అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ దాతల ఆధ్వర్యంలో నిర్వహించారు. దాతలు పాతదుగ్యాల జోగయ్య ప్రభునగర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేశారు. ఎంపీపీ వీరనారాయణరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న ట్రాన్స్ జెండర్స్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గంలోని వివిధ మండలాల పరిధి లో 716 నెంబర్ గల కడప రేణిగుంట జాతీయ రహదారిపై ట్రాన్స్ జెండర్స్ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారు. రాఘవరాజుపురం గ్రామపంచాయతీ పరిధిలో స్పీడ్ బ్రేకర్స్ వద్ద, ఓబులవారిపల్లి మండల పరిధిలోని కొర్లకుంట సమీపంలోని గొల్లపల్లి స్పీడ్ బ్రేకర్స్ వద్ద ట్రాన్స్ జెండర్స్ నిలబడి వాహనాలను, మోటార్ బైకులకు నిలిపి వారి నుండి దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. వాహనాలను ఎందుకు నిలిపారు, డబ్బులు ఎందుకు ఇవ్వాలి అని ప్రశ్నించిన వారిపైకి ట్రాన్స్ జెండర్స్ ఘర్షణలకు దిగుతున్నారు. ఉద్యోగ రీత్యా విధినిర్వహణకు వెళ్లే ఉద్యోగులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతున్నది. సకాలంలో విధులకు హాజరు కాలేక ఇబ్బంది పడుతున్నారు. దీంతో దూరప్రాంత ప్రయాణికులు, ఎమర్జెన్సీగా ఆసుపత్రులకు వెళ్లేవారు కూడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాన్స్ జెండర్స్ విషయంలో పోలీసులు కూడా చూసి చూడనట్లు వెళుతున్నారని వాహనదారులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్ జెండర్స్ జాతీయ రహదారిపై వాహనాలను నిలపకుండా తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

రెవిన్యూ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-రాజంపేట : అక్టోబర్ ఒకటవ తేదీన విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రంలో నిర్వహించే రెవెన్యూ 17వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో వి ఆర్ ఏ నుండి డిప్యూటీ కలెక్టర్ల వరకు ప్రతి ఒక్కరూ హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని అన్నమయ్య జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి కౌన్సిల్ సమావేశ గోడ పత్రాలను ఆవిష్కరించారు. నరసింహ కుమార్ మాట్లాడుతూ ఈ సమావేశానికి గ్రామ రెవెన్యూ సహాయకుల నుండి డిప్యూటీ కలెక్టర్ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ పాల్గొనేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. కౌన్సిల్ సమావేశా నికి రెవెన్యూ స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రెవెన్యూ శాఖ మరియు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి.సాయి ప్రసాద్ ఐ.ఏ.ఎస్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల ఐక్యతను చాటడానికి నిర్వహించే ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర -రామసముద్రం: పుంగనూరు రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని రామసముద్రం ఎంపీడీవో నారాయణస్వామి అభినందించారు. శుక్రవారం మండలంలోని మూగవాడి పంచాయతీ గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో పుంగనూరు రోటరీ ఆధ్వర్యంలో దంతాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యులు డాక్టర్ శరన్ మాట్లాడుతూ విద్యార్థులు దంతాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పళ్ళను శుభ్రంగా కడగాలని చెప్పారు . దంతాలను శుభ్రం చేసుకోకపోతే రోగాల బారిన పడాల్సిందేనని చెప్పారు. కార్యక్రమంలో పుంగనూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, కార్యదర్శి రాజారెడ్డి , ఎంఈఓ ఆంజనేయులు, ఉపాధ్యాయులు అయూబ్ ఖాన్, మనోహర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళీ అమ్మవారికి రాహుకాల పూజలు

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు శ్రీ భద్రకాళీ అమ్మవారికి రాహుకాల పూజలు చేశారు. ఈ పూజలో పాల్గొన్న భక్తులందరికి అర్చకులు శంకరయ్య స్వామి కుంకుమార్చనలు చేసి తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆలయ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయ, ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.వి.రమణారెడ్డి తెలియజేశారు. పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.

సయ్యద్ అహ్మద్‌కు ఘనసన్మానం

విశాలాంధ్ర - సుండుపల్లి: మండల కేంద్రం సిద్ధారెడ్డి గారిపల్లి గ్రామానికి చెందిన సంఘసేవకుడు డాక్టర్ సయ్యద్ అహ్మద్ ఇప్పటివరకు 45 సార్లు రక్తదానం చేసినందుకు గాను బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ చేతులమీదుగా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో సన్మానం చేయడం జరిగింది. మరియు రక్తదానంపై తను చేస్తున్న సేవలు అమోఘం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో లో రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ జగదీశ్ స్వామీ , బీజేవైఎమ్ రాష్ట్ర నాయకులు పుత్తూరు శ్రీకాంత్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు శివప్రసాద్, బీజేపీ రాజు, సుండుపల్లి మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయుడు పాల్గొన్నారు.

పాలించడం చేత కాకనే ప్రతిపక్షంపై కుట్ర: టీడీపీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రాన్ని పరిపాలించడం ఈ ముఖ్యమంత్రి జగన్ కు చేత కాకనే తన దురాలోచనతో కుట్రలు పన్ని ప్రతిపక్షాన్ని ఇబ్బందులు పాలు చేస్తున్నారని, అదే క్రమంలోనే టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను అక్రమ అరెస్టు చేయించి జైలుకు పంపారని నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ అందుకు నిరసనగా అయన అధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ రిలే నిరాహారదీక్షలో శుక్రవారం టిడిపి బీసీ సాధికార సమితి పాలఏకరి రాష్ట్ర కన్వీనర్, గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు) టీడీపీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టుపై వైసీపీ దుష్ప్రచారం చేస్తూ అవాస్తవాలను ప్రచారం చేసి చంద్రబాబుపై బురద జల్లుతున్నారన్నారు. చంద్రబాబు ఏ తప్పు చేయని వ్యక్తి అని, అయన నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసమే శ్రమించారన్నారు. రాష్ట్రంలో యువతకు నైపుణ్యం పెంచేందుకే శిక్షణ ఇచ్చారని, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా ప్రశంసించారన్నారు. శిక్షణ తీసుకున్న పిల్లలు ప్రపంచవ్యాప్తంగా వెళ్లే పరిస్థితి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చారన్నారు. అమెరికాలో 25 యూనివర్సిటీలు ఈ కార్యక్రమాన్ని చేపట్టాయన్నారు. మోదీ సీఎంగా ఉన్నప్పుడు గుజరాత్ లో కూడా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించచినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఎవరికి కనిపించని అవినీతి కేవలం ఒక్క జగన్ కు మాత్రమే కనిపిస్తోందంటే ఆలోచించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో టీడీపీ కి వస్తున్న ఆదరణ చూసి ఓటమి బయం చుట్టుకొని ఎలాగైనా చంద్రబాబు ను ఇబ్బంది పెట్టాలని స్కిల్ డెవలప్మెంట్ సాకుతో అక్రమ కేసు పెట్టి జైలుకు పంపించారని విమర్శించారు. చంద్రబాబు చేసిన తప్పు ఎంతో ప్రభుత్వం నిరూపించాలని, ఎలాంటి నిరూపణ లేకుండానే అధికార అహంకారంతో అక్రమంగా అరెస్ట్ చేసిందన్నారు. రివర్స్ టెండరింగ్, రివర్స్ ఇన్వెస్టిగేషన్ లు లాగా ఈ కేసు ఉందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి భవిష్యత్తును ఇవ్వడం చంద్రబాబు చేసిన తప్పా అని ప్రశ్నించారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలే వైసీపీ కి బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికార సమితి పాలఏకరి రాష్ట్ర కన్వీనర్, గురిగింజకుంట శివప్రసాద్ నాయుడుటీ, పట్టణ టీడీపీ అధ్యక్షులు బోనమల ఖాదరవలి, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు గుర్రం సుబ్బయ్య నాయుడు, టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి స్టేట్ కమిటీ సభ్యులు బంగారు నారాయణస్వామి నాయుడు, రిటైర్డ్ ఎస్సై వీర శంకరయ్య, నాగేశ్వర్ నాయుడు , రెడ్డయ్య యాదవ్, సుబ్బరాజు యాదవ్, కాలాడి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిలాన్, భాష, ప్రభాకర్ నాయుడు, ఉమాపతి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ నాయుడు, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లేయుల తలపిస్తున్న వైసీపీ పాలన

విశాలాంధ్ర -మదనపల్లి: రాష్ట్రంలో వైఎస్ఆర్ పాలన ఆంగ్లేయుల పాలన తలపిస్తుంది అని మాజీ శాసన సభ్యులు తెలుగు దేశం పార్టీ నాయకులు షాజహాన్ బాష అన్నారు. చంద్రబాబు పాదయాత్ర అంగళులలో జరిగి నా సంఘటనతో తెలుగు పార్టీ నాయకులు కార్యకర్తలు మదనపల్లి బయటకు వెళ్లి నారు. ఆ కేసు బెయిల్ మంజూరు కావడం తో మదనపల్లి బయలు దేరిన నాయకులకు చఈకలఉబఐలఉ ఘన స్వాగతం లభించింది. షాజహాన్ బాష మాట్లాడుతూ మహానాయకుడు చంద్రబాబు తప్పుడు కేసులు పెట్టడం వలన ప్రజల లో వైఎస్ఆర్ పార్టీ బలహీనపడి పోయిందని అన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం స్కాములు ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. చంద్రబాబు ఈ తప్పుడు కేసులు నుండి త్వరలో బయటకు వస్తారని అన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇలాంటి దిగజారుడు చర్యలకు పాల్పడటం వైసీపీ ప్రభుత్వానికి తీరని నష్టమన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారం రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లారి తనుజ రెడ్డి ఎస్ఐ మస్తాన్ స్వామి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనాథ మహిళకు అంత్యక్రియలు

విశాలాంధ్ర-మదనపల్లి: అనాథ వృద్ధ మహిళకు అంత్యక్రియ నిర్వహించి వెలుగు కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి మానవతాన్ని చాటుకున్నారు. వెలుగు వృద్ధాశ్రమంలో పి రాజమ్మ (63) శుక్రవారం మృతి చెందింది. ఆమె గత నాలుగు సంవత్సరాలుగా వృద్ధాశ్రమల ఆశ్రయం పొంది. ఆరోగ్యంతో ఉన్నారు. వెలుగు కార్యదర్శి కథ నాలుగు సంవత్సరాలుగా ఆమెకు చికిత్స అందించారు. గత రాత్రి తీవ్ర అస్వస్థకు లోనై మృతి చెందారు. ఈ మేనద కావడంతో ఈమెకు వెలుగు సిబ్బంది ఉదయ మోహన్ రెడ్డి కళ్యాణి లక్ష్మి మల్లేశ్వర్లు అంత్యక్రియ నిర్వహించారు.

అన్నదానం గొప్ప పుణ్యకార్యం

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణం కొత్తపేట రామాపురం నందు శ్రీ సాయి మెడికల్స్ మన్నూరు చంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన భక్తాదులందరికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మాట్లాడుతూ. రాయచోటి నియోజకవర్గం ప్రజలకు మరియు అన్నమయ్య జిల్లా ప్రజలకు వినాయక ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. శ్రీ సాయి మెడికల్స్ మన్నూరు చంద్ర ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం మంచి విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట రామపురం ప్రజలు భక్తాదులు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మన్నూరు చంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ధర్నా

విశాలాంధ్ర -మదనపల్లి: మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికు లని పెర్మనెంట్ చేస్తానన్న జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరమ వుతా ఉన్న పర్మనెంట్ కాదు కదా వారి ఊసే లేదన్నారు. మదనపల్లి మున్సిపా లిటీలో పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా కార్మికుల సంఖ్యను పెంచాల న్నారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మస్తాన్, వరప్రసాద్,, ఇంద్రాణి, గోపాల్, మదనపల్లి టౌన్ ఉపాధ్యక్షుడు. తిరుమలప్ప, పృధ్విరాజ్, వాసు, భాగ్యలక్ష్మి ఉమారాణి, శ్రీరాములు, లోకేష్, శ్రీనివాసులుకార్మికులు పాల్గొన్నారు.

కోలాహలంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర -రాజంపేట: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని డి బి ఎన్ పల్లెలో ఐదు రోజులపాటు పూజలందుకున్న వినాయకుడు ఐదవ రోజు శుక్రవారం గంగ ఒడికి చేరుకున్నాడు. పట్టణ పరిధిలోని డిబిఎన్ పల్లెలో గణేశ విగ్రహానికి ఐదు రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక కమిటీ మరియు ధర్మకర్తలు నారాయణ, బాలనరసయ్య, హరికృష్ణ, సుబ్బరాయుడు, నరసింహ ఆధ్వర్యంలో ఉభయదా రుల సహకారంతో ప్రతిరోజూ విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిత్య పూజలందుకున్న గణపయ్యను శుక్రవారం మేళ తాళాలు, భజనలు నడుమ కోలాహలంగా అమ్మ ఒడికి సాగనంపారు. ముందుగా ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్దలతో, మేళ తాళాలతో బాణాసంచా పేలుస్తూ వచ్చే ఏడాది తిరిగి మా గ్రామంలో కొలువై రావయ్య అంటూ సాగనంపారు. అంతకుమునుపు గణపతికి సమర్పించిన లడ్డూను వేలంపాట ద్వారా కత్తి చంద్ర రూ 34 వేలకు దక్కించుకున్నారు. చంద్ర ను గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించి మేళతాళాలతో లడ్డూను పాటదారుడి ఇంటికి సంప్రదాయబద్ధంగా చేరవేశారు.

బిజెపికి అంతిమ ఘడియలు దగ్గరపడ్డాయి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: శీతాకాల పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే వచ్చే ఎన్నిక లలో బిజెపికి మాది గల సత్తా ఏమిటో చూపిస్తామని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు నగిరిపాటి చంగయ్య మాదిగ బిజెపి పెద్దలను హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం చంగయ్య మాదిగ అధ్వర్యంలో 716 నెంబర్ గల కడప రేణిగుంట జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా చంగయ్యమాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించుటకు ఆంధ్రప్రదేశ్ వైసిపి ఎంపీలు, టిడిపి ఎంపీలు బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సాధించి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత లేక వివిధ రంగాలలో మాదిగలు తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామన్న బిజెపి పెద్దలు అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా వాయిదాలు మీద వాయిదాలు వేస్తూ మాదిగలకు తీరని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. .2024 ఎన్నికలలో అన్ని పార్టీలకు తగిన గుణపాఠం నేర్పేందుకు మాదిగలు కసితో ఎదురు చూస్తున్నారని హెచ్చరించారు .జిల్లా ఎంఎస్పి నాయకులు నగిరిపాటి యానాదయ్య మాదిగ, ఓబులవారిపల్లి ఎంఎస్పి మండల అధ్యక్షులు పోలి హరిబాబు మాదిగ, సీనియర్ నాయకులు నాగుపోగు పెంచలయ్య మాదిగ, కోడూరు ఎంఆర్ పిఎస్ మండల అధ్యక్షులు గొంటు రాయుడు మాదిగ, చిట్వేల్ ఎంఎస్పి మండల ఉపాధ్యక్షులు ముండ్లపల్లి నరసింహులు మాదిగ, పెనగలూరు మండలం సీనియర్ నాయకులు పశుపులేటి జయరాం మాదిగ, కార్యకర్తలు, నాయకులు రాస్తారోకోలో పాల్గొని విజయవంతం చేశారు.

80శాతం రాయితీతో విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు : ఖరీఫ్ 2023 సీజన్లో వర్షాభావ పరిస్థితులకు వేరుశనగ పంట వేసుకోని రైతులు ఉలవలు ప్రత్యామ్నాయ పంటగా వేసుకోవడానికి ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా 80% రాయితీకి విత్తనాన్నిఅందిస్తున్నదని ఉలవలు సద్వినియోగం చేసు కోవాలని పీలేరు మండల వ్యవసాయాధికారిణి ఒ. రమాదేవి తెలిపారు. ఆమె తలుపులలో నిర్వహించిన ఉలవల విత్తన పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైత్తులు తాము సాగుచేసిన ప్రతిపంటను ఈ నెల (సెప్టెంబరు) 30 వ తేదీలోగా ఈ పంట నమోదు, ఇకెవైసి చేసుకోవా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలపుల సర్పంచ్ సందీప్, మాజీ సర్పంచ్ తిమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, రమణ. ఎ.ఇ.ఒ.నజీర్ యమ్.పి.ఇ.ఒ అలివేలు, జ్యోతి పాల్గొన్నారు.

యదేచ్ఛగా మట్టి అక్రమ రవాణా

విశాలాంధ్ర- సుండుపల్లి : సుండుపల్లి కేంద్రానికి కోతవేటు దూరంలో యదేచ్ఛగా ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి అక్రమ రవాణాను మండల కేంద్రంలో అక్రమార్కులు బట్టీల పేరుతో జేబులు నింపుకుంటున్నారు. సామాన్యుడు నిరుపేదలు జగనన్న ఇంటి కోసం మట్టిని తోలుకుంటే ఆంక్షలు విధించే రెవెన్యూ, పోలీస్, మైనింగ్, అధికారులు పలుకబడి ఉన్నవారిని మాత్రం వదిలేయడం పేదల జేబులకు చిల్లులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఉన్నోళ్లకు న్యాయం లేని నిరుపేదలకు మరో న్యాయమా అని మండల ప్రజలు వాపోతున్నారు. ఇదంతా తెలిసిన రెవిన్యూ అధికారు లు మైనింగ్ అధికారులు పోలీసు అధికారులు చోద్యం చూస్తున్నారని మండలంలో విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికైనా అధికారు లు స్పందించి అక్రమార్కులకు అడ్డుకట్ట వేయాలని అంటున్నారు. తాసిల్దార్ వివరణ కోసం చరవాణి ద్వారా ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-నందలూరు :: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30 తేది నుంచి అన్ని సచివాలయాలలో జరుగ బోయే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు సన్నాహక కార్యక్రమంలో భాగంగా నందలూరు, నాగిరెడ్డి పల్లి, పాటూరు పంచాయతీలలో జరుగుతున్న ఇంటింటి సర్వే, టోకెన్ల పంపిణీ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారిని డాక్టర్ సృజన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఇంటింటి సర్వే జరుగుతున్న తీరు పర్యవేక్షించి ఈనెల 30వ తేదీ నుంచి మొదలు కాబోయే మెగా హెల్త్ క్యాంపులలో పాల్గొని స్పెషలిస్టు వైద్య సేవలు ఉచితంగా పొందగలరని మరియు క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు గల్ల పరీక్ష చేయించుకోవాలని మరియు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ కార్డులు లేని వారు ఆయుష్మాన్ భారత్ కార్డులు కూడా పొందగలరని డాక్టర్ సృజన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, టీబీ సూపెర్వైసోర్ జయప్రకాశ్, ఎంల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశలు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

సారాయి స్వాధీనం .. ఒకరు అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు: 8 లీటర్ల సారాయి స్వాధీనం, ఒకరు అరెస్ట్ కేసు నమోదు చేసినట్లు పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. వై. గురుప్రసాద్ తెలిపారు. తమకు రాబడిన సమాచారము మేరకు పీలేరు మండలము, దొడ్డివారిపల్లి, కావలిపల్లి గ్రామము లో దాడులు చేయగా అదే గ్రామానికి చెందిన భాస్కర్ అనే అతను 8 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం అయినదని తెలిపారు. ఈ దాడులలో పీలేరు ఎస్ ఈ బి. ఎస్ ఐ.లక్ష్మి నరసయ్య, కానిస్టేబుల్ లు సుధాకర్, బాలకృష్ణ, లోకేష్ లు పాల్గొన్నారు.

వరుస చోరీలతో ప్రజలు బెంబేలు

తాళం వేసిన ఇళ్ళు,దేవాలయాలే టార్గెట్- నిద్దురోతున్న నిఘా వ్యవస్థ

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పలు ప్రాంతాల్లో వరుస చోరీలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు తాళం వేసిన ఇళ్లను,దేవాలయాలను టార్గెట్‌గా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. అందినకాడికి అపహరించుకు పోతున్నారు. ఇదే క్రమంలోనే గాలివీడు పెద్దచెరువు కట్టపై వున్న ఆంజనేయ స్వామి ఆలయంలో గురవారం అర్ధ రాత్రి చోరీ జరిగి నట్లుగా గ్రామ స్థులు గుర్తించారు. ఆలయంలోని హుండీ,బీరువా తాళాలు బద్దలుకొట్టి అందులో ఉన్న నగదు,విలువైన వస్తువులు దొంగిలిం చినట్లుగా గ్రామస్థులు చెబుతున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన యంత్రాంగం సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నా రు. అయితే ఇదే తరహాలో గత వారం గోరాన్ చెరువు నల్లగుట్ట మలుపు వద్ద వున్న ఆంజనేయ స్వామి ఆలయంలో హుండీ బద్దలుకొట్టి నగదు దొంగిలించినట్లుగా ఆలయ పూజారి వెంకటస్వామి తెలిపారు. ఒక నెల రోజుల క్రితం అదే గ్రామంలోని వడిశలంకపల్లెకు చెందిన గుర్రం బ్రహ్మానంద రెడ్డి తన కుమార్తె వివాహం నిమిత్తం దాచుకున్న 20 తులాల బంగారం,రూ.3 లక్షల నగదు పట్టపగలే చోరీకి గురవ్వడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.మరోవైపు అవకాశం దొరికినప్పుడల్లా గ్రామాల శివారులో జనసంచారం లేని పంటపొలాల్లోని బోరు మోటార్లకు వుండే విద్యుత్ తీగలను సైతం ఎత్తుకెళ్ళి దొంగలు విక్రయించుకుంటున్నా రు. ఇలాంటి వరుస ఘటనలతో బెంబేలెత్తిపోతున్న ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ దొంగలను పట్టుకోవడంలో పోలీసులు విఫలమవుతున్నారన్న ఆరోపణాస్త్రాలను సంధిస్తున్నా రు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చోరీలను అరికట్టేం దుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లాస్థాయి యువజన ఉత్సవాలలో జ్ఞానాంబికా విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- మదనపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యువజన ఉత్సవాలలో జిల్లా స్థాయి పోటీలలో జ్ఞానాంబిక విద్యార్థులు ప్రతిభను చాటారు శుక్రవారం కళాశాల కరస్పాండెంట్ గురు ప్రసాద్ విజేతలకు అభినందించారు అన్నమయ్య జిల్లా రాజంపేట గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించారు అందులో పాల్గొన్న జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు జానపద నృత్యంలో బంజారా గ్రూప్ ప్రథమ బహుమతి కోయా గ్రూప్ డాన్స్ రెండవ బహుమతి ఫోక్ గ్రూప్ సాంగ్ మొదటి బహుమతి ఫోక్ సోలా డాన్స్ మొదటి బహుమతి సోలాకోయ డాన్స్ రెండో బహుమతి జిల్లాలోనే జ్ఞానాంబిక విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొని చట్టడంతో విద్యార్థులకు పాఠశాల డాన్స్ మాస్టర్ లకు డాక్టర్ రమాదేవి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో సురేష్ సౌజన్య డాన్స్ మాస్టర్లు పాల్గొన్నారు.

రిమాండ్‌లో ఉన్న టీడీపీ కార్యకర్తల్ని పరామర్శించిన తనూజారెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: మదనపల్లి సబ్ జైలులో ఉన్న పీలేరుకు చెందిన పోలిశెట్టి సురేంద్ర, అలియాస్ (సాపల సూరి) రెడ్డి ముని, సందీప్ లను నల్లారి తనూజ రెడ్డి పరామశించారు.మదనపల్లి చెయ్యని నేరానికి అక్రమంగా కేసులు నమోదుచేసి జైలు జీవితం గడుపుతున్న టీడీపీ కార్య కర్తలను తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి పరామర్శించారు. తనూజా రెడ్డి శుక్రవారం మదనపల్లి సబ్ జైలులో ఉన్న పీలేరుకు చెందిన పోలిశెట్టి సురేంద్ర, అలియాస్ (సాపల సూరి) రెడ్డి ముని, సందీప్ వీరిని పోలీసులు అరెస్ట్ చేసి తంబళ్ల పల్లి నియోజక వర్గం అంగళ్లు లోజరిగిన అల్లర్ల ఘటన కేసులో నిందితులుగా పేర్లు నమోదుచేసి అరెస్టు చేశారని అన్నారు. వీరు ముగ్గురు మదనపల్లి సబ్ జైల్లో ఉండగా నల్లారి తనూజా రెడ్డి వారిని సబ్ జైలులో పరామర్శించారు.ఆమె మాట్లాడుతూ అక్రమకేసులకు భయ పడవద్దని, భయపడాల్సిన పనిలేదని త్వరలోనే బెయిల్ వస్తుందని మీకు మీ కుటుంబాలకు అన్ని విధాలుగా అండగాఉండి అదుకొంటామని భరోసా నిచ్చారు. బాధిత కుటుంబ సభ్యులకు సబ్ జైల్ ఆవరణలో ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.అనంతరం నల్లారి తనూజా రెడ్డి మదనపల్లి సబ్ జైల్ దగ్గరరికి చేరుకోవడంతో మదనపల్లి మాజీ ఎమ్మెల్లే షాజహాన్ బాషా,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున చేరుకొన్నారు.

ప్రభుత్వం కేటాయించిన స్థలంలోని ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేయాలి

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని కోగటం పంచాయతీ పరిధిలో ఆయా గ్రామాల ప్రజల త్రాగునీరు కోసం ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. మరొక్క ఆరో ప్లాంట్ మాజీ శాసన సభ్యుడు వీర శివారెడ్డి ఆయన తనయుడు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి గ్రామస్తుల త్రాగునీరు కష్టాలను తొలగించారని ఆ గ్రామస్తులు అంటున్నారు. అయితే ఎంపీ విధులతో రూ లక్ష పైనే వాటర్ షెడ్ నిర్మాణం మంజూరు కాగా ప్రస్తుతం ప్రభుత్వ కేటాయించిన స్థలంలో ఏర్పాటు చేస్తే త్రాగునీరు అన్ని వర్గాల ప్రజలకు అందుతుందని వారు కోరారు. వాటర్ ప్లాంట్ సంబంధిత సామాగ్రిని నిర్లక్ష్యంతో రోడ్డుపైన ఏర్పాటు చేయడం ప్రజాధనాన్ని దుర్వోగం పాలు చేయడమే నని వారంటున్నారు. మా ఎంపీ నిధులతో మంజూరైన వాటర్ షెడ్ నిర్మాణం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకర విషయం అని వారు తెలిపారు. ప్రభుత్వ స్థలం కేటా ఇచ్చిన తర్వాతే ఆరో ప్లాంట్ సామాగ్రిని తెప్పించి ఏర్పాటు చేస్తే ఎంతో బాగుంటుంది కదా అని వారు అంటున్నారు.గ్రామంలోని వీధిలో వాటర్ షెడ్ సామాగ్రిని అలా ఉంచడం భద్రత లేకపో వడం అధికారులు ఎంతగా నిర్లక్ష్యం వహిస్తున్నారు తెలుస్తుంద న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆరో ప్లాంట్ కు స్థలం కేటాయించి కేటాయించిన స్థలంలో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు. మరోపక్క వర్షాకాలం ప్రారంభమైతే వీధులను జలమ యంగా అవుతాయని ప్రమాళిక బద్ధంగా కాలువలు నిర్మాణం కూడా చేపడితే బాగుంటుంది కదా అని ఆ గ్రామస్తులు తెలియజేశారు. ఈ విషయమై ఏఈ వీరన్న వివరణ కోరగా ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్ మంజూరు అయినది నిజమేనని కానీ ప్రభుత్వం స్థలంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆగ్రామంలో ఆరో ప్లాంట్ సంబంధిత సామాగ్రిని అక్కడ ఉంచామని మాత్రమే తెలిపారు. త్వరలో ప్రభుత్వం స్థలంలోనే ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

- 25న విజయవాడలో ధర్నాను జయప్రదం చేయాలి
- ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు, అనుబంధం అంగన్వాడి సంఘాల పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు అనుబంధ అంగన్వాడి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కడప కలెక్టర్ ఆఫీస్‌లోని ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ లక్ష్మికి విజయవాడలో జరిగే ధర్నా సంబంధించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్ టియు, అంగన్వాడి సంఘాల జిల్లా కార్యదర్శులు ఎస్.మంజుల, లక్ష్మీదేవి, గంగావతి, మాట్లాడుతూ గత 48 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు గ్రామీణ, పట్టణ మురికివాడలలో నివసించు పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన గర్భవతులు, బాలింతలు, సున్నా నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు సేవలు, ప్రభుత్వ నిర్దేశిత ఉద్దేశాలు నెరవేర్చే దిశలో అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు అతి తక్కువ గౌరవ వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడంలేదు. నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఆర్టీసీ, రైల్వే ధరలు పెరుగుతూ వేతనాలు మాత్రం పెరగక అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉంది. అంతే కాకుండా అంగ న్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. సంబంధిత మంత్రివర్యులకు, కమీషనర్లకు, ప్రిన్సిపల్ సెక్రటరీలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక పర్యాయములు వినతి పత్రాలు ఇచ్చాము. సమస్యలను పరిష్కా రం కాలేదు. తెలంగాణా కంటే రూ.1000/-లు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన రాష్ట్ర ముఖ్య మంత్రి హామీ నెరవేరలేదు. పైగా వివిధ రకాల యాప్స్, వివిధ రకాల ఇబ్బందులతో పెడుతూ, మానసిక వత్తిళ్లకు గురిచేస్తున్నారు. ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈనెల 21వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ లో జరుగు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్, మినీ వర్కర్స్, హెల్పర్స్, కనీస వేతనాలు చెల్లించాలని, తెలం గాణా కన్న అదనంగా వేతనాలు ఇవ్వాలి. తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యూటీని రాష్ట్రంలో అమలు చేయాలి. రాష్ట్రంలో ఉన్నటువంటి మినీ సెంటర్లన్ని తక్షణమే మెయిన్ సెంటర్లుగా మార్చాలి. మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి. ఎస్ఆర్ఎస్ మరియు వివిధ రకాల యాప్ లను రద్దు చేసి ఒక యాప్ ద్వారా విధులు నిర్వహి ంచే విధంగా చేయాలి. ప్రభు త్వ ఉద్యోగులు మాదిరి రిటైర్మెంట్ వయసును 62 సంవత్సరాలకు పెంచాలి. ఆఖరి వేతనంలో 50% పెన్షన్ ఇవ్వాలి. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి. గ్యాసును ప్రభుత్వమే సరఫరా చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న సెంటర్ ద్దెలు, 2017 టిఎ బిల్లులు, ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలని నాణ్యమైన సరుకులు లబ్దిదారులకు సరిపో యేంతగా ఖచ్చితమైన కొలతలతో ప్రతినెల 5వ తేదీలోపుగా సకాలంలో సెంటర్లకు అందిం చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు, అనుబంధ అంగన్వాడి సంఘాల నాయకులు తులసి, అంజలి దేవి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొజ్జ గణపయ్య నిమజ్జనం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం రాజీవ్ పార్క్ వద్ద ఐదు రోజులపాటు భక్తులతో విశేష పూజలు అందుకున్న లంబోదరుడి నిమజ్జనం శుక్రవారం వైసిపి నాయకులు వల్లూరు వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తుల ఆనందోత్సవాల మధ్య, ఇంపైన డీజే సౌండ్ మధ్య, చెక్కభజనల, కోలాటం, యువత కేరింతలతో, మిరమిట్లు గొలుపే బాన సంచా పేలుళ్ల తో సంబరంగా నిమజ్జనం ఘనంగానిర్వహించారు. గత ఐదు రోజులుగా వినాయకుడు నగర వాసులను విశేషంగా అలరించాడు. వేలాదిగా భక్తులు స్వామి నీ దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా అలరించాయి. చిన్న పెద్ద తేడా లేకుండా మండపం చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. నిమజ్జనం అనంతరం వేలాది గా చేరివచ్చిన భక్తులకు భారీగా అన్న ప్రసాదం వితరణ చేశారు. అనంతరం గణ నాథుని నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలంపల్లి సుబ్బారెడ్డి రాజా లక్ష్మీనాథ్ రెడ్డి బాలకృష్ణ రెడ్డి నిరంజన్ రెడ్డి నరసింహారెడ్డి వెంకట్ రెడ్డి కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బోడుమల్లువారిపల్లిలో "మట్టి కా నమన్"కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు: మట్టికా నమన్" కార్యక్రమం కలికిరి ఐ.టి.బి.పి మరియు బోడుమల్లువారి పల్లి గ్రామ సచివాలయ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మండలంలోని బోడుమల్లువారి పల్లిలో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన గ్రామస్తుల ఇళ్ల నుండి పిడికిలి మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ బిసి జయలక్ష్మి దేవి, ఐ.టి.బి.పి ఇన్స్పెక్టర్ వైవీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాజధాని అయిన ఢిల్లీ లో కొత్తగా నిర్మించిన పార్లమెంట్ ఆవరణలో గల ఉద్యానవనంలో సేకరించిన మట్టిని వేయడం జరుగుతుందని తెలిపారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ ముగింపు ఉత్సవాలు జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, గ్రామస్తులు అందజేసిన మట్టిని ఒక కలశంలో పొందుపరిచారు. అనంతరం గ్రామస్తులచే పాంచ్ ప్రాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలికిరి ఐ.టి.బి.పి సిబ్బంది , బోడుమ ల్లువారిపల్లి గ్రామ సచివాలయ కార్యదర్శి పి.హరిప్రసాద్ , మాజీ సైనికులు జ్ఞాన శేఖర్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనుశ్రీ,రాజు, వెల్ఫేర్ అసిస్టెంట్ సుభాషిని, డిజిటల్ అసిస్టెంట్ వినోద్, అగ్రికల్చర్ అసిస్టెంట్ పల్లవి, వెటరినరీ అసిస్టెంట్ వినయ్, వైసీపీ నాయకులు జ్ఞాన శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుతో

నాటి ఎన్టీఆర్ ప్రభంజనం మళ్లీ పునరావృతం

టీడీపీ విజయాన్ని ఆపడం ఎవరి తరం కాదు - చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్
మళ్లీ పాలన గాడిలో పెట్టే సత్తా ఆయనకే ఉంది
కర్షకుడి నుంచి కార్మికుడి వరకు అందరి చూపు సైకిల్ వైపే
అభ్యర్థి ఎవరైనా సైకిల్ గెలుపే అంతిమ లక్ష్యం
రాజంపేట నియోజకవర్గంలో టిడిపి నేత చమర్తి సేవలు అమోఘం



విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో రాష్ట్రంలో నాటి ఎన్టీఆర్ ప్రభంజనం మళ్లీ పునరావృతం అవుతోందని ప్రముఖ విద్యావేత్త, టిడిపి నియోజకవర్గ నేత చమర్తి జగన్మోహన్ రాజు తన అభిప్రా యాన్ని శుక్రవారం విశాలాంధ్రతో వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల తెలుగువారి ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ఎన్టీఆర్ నడుం బిగించి తానున్నానంటూ ముందుకు వచ్చి ప్రభంజన సృష్టించిన నాటి రోజులు మళ్లీ పునరావృతం కావడం ఖాయమన్నారు. నిరంకుశ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి, టీడీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిన వ్యవస్థలను గాడిలో పెట్టే సత్తా కేవలం చంద్రబాబుకే సొంతం. అధికారాన్ని అడ్డుపెట్టుకొని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును అక్రమ కేసులో అరెస్టు చేసి రిమాండ్ కు పంపినంత మాత్రాన తెలుగుదేశం పార్టీ ప్రభంజనాన్ని అడ్డుకోవడం ఎవరి తరంకాదన్నారు. గడిచిన 40 ఏళ్లలో ఎన్నో సంక్షోభాలను, ఆటుపోట్లను, ఒడిదుడుకులను ఎదుర్కొని బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. స్కిల్ స్కాంలో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడంతో రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబుకు స్వచ్ఛందంగా మద్దతు పలకడం జరుగుతుందన్నారు. ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక అధికార పార్టీ రాజకీయంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. టీడీపీకి కంచు కోట అయిన అన్నమయ్య జిల్లా రాజంపేట తో పాటు అన్ని నియోజకవర్గాల్లో ఎగిరేది పసుపు జెండానే అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేకపోయినా కార్యకర్తలకు నేనున్నానట్టు నిత్యం అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్న వ్యక్తి చమర్తి. గత రెండేళ్లుగా నియో జకవర్గంలో ఆయన చేసిన సేవలు అమోఘం. అనిర్వచనం, రానున్న 2024 ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ టికెట్ అధినేత ఎవరిని ఎంపికచేస్తే ఆఅభ్యర్థిని గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామ న్నారు.నాయకుడంటే ఇలా ఉండాలని అందరికీ భరోసానిస్తూ సరికొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చినట్లు చమర్తి తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రోత్సా హంతో 2014నుండి ప్రత్యక్షంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. అభివృ ద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టించడం ఆయనకే సాధ్యమైందన్నారు. కానీ నేటి వైసిపి పాలకులు అభివృద్ధి కన్నా, కక్షసాధింపు, స్వార్ధ రాజకీయాలకు పాల్పడుతూ అభివృద్ధి చెందుతున్న ఏపీని నా సర్వనాశనం చేశారనిఆవేదనవ్యక్తంచేశారు.రాష్ట్రంఅభివృద్ధిచెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమవు తుందని, మళ్లీ పాలన గాడిలో పెట్టే సత్తా ఆయనకే ఉందని కర్షకుడు నుంచి కార్మికుడు వరకు అందరి చూపు సైకిల్‌వైపేఉందన్నారు.రానున్నఎన్నికల్లోతెలుగుదేశంపార్టీప్రభంజనాన్ని ఆపడం ఎవరివల్ల కాదన్నారు.

అధినేత చంద్రబాబు ప్రోత్సాహంతోనే....: రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని అనునిత్యం ప్రజా సేవలోనే ఉంటున్న టిడిపి అధినేత చంద్రబాబు ప్రోత్సాహంతోనే రాజకీయాల్లో నేలదొక్కుకుంటున్నట్లు చమర్తి తెలిపారు. ప్రత్యర్థుల విమర్శలకు చోటు ఇవ్వకుండా తనదైన శైలిలో కౌంటర్లు ఇస్తూ ముందుకు సాగుతున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాజంపేటకు రూ 800 కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతున్నారు.స్వార్ధ రాజకీయాలకి ఎప్పుడూ దూరంగా ఉండే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అడుగుజాడల్లో ముందుకు వెళ్లడం గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. పదవిని ఆశించకుండా పార్టీ కోసం సాధారణ కార్యకర్తగా పనిచేస్తున్న తనను గుర్తించి ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి తీసుకు రావడం జరిగిందన్నారు.

గ్రూపు రాజకీయాలకు తావులేనే లేదు...: తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే అందరం కలిసి సమిష్టిగా పనిచేస్తున్నట్లు చమర్తి తెలిపారు. పార్టీ కష్ట కాలం నుండి పార్టీని నమ్ముకున్న తాను ఎటువంటి ఇబ్బందులు వచ్చినా ఒక్కడిగా, చంద్రబాబు సలహా, సూచన లతో నిలదిక్కుకుంటూ వచ్చినట్లు తెలిపారు. చంద్రబాబు విజన్, చేసిన అభివృద్ధి, ఆయన ముందు చూపు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించడంతోపాటు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండే ఆవశ్యక తను వారికి విపులంగా వివరించడం జరిగిందన్నారు.అధినేత మాటే శిరోధార్యం అంటూ చంద్ర బాబు ఎవరికి సీటు ఇచ్చినా వారిని గెలిపించేందుకు అందరం సమిష్టిగా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

మార్నింగ్ విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐఏ ఎస్ మార్నింగ్ విసిట్ లో భాగంగా నెహ్రూ పార్క్ రాజీవ్ పార్క్ భగత్ సింగ్ పార్క్ కడప ఫుడ్ ప్లాజా మరియు అక్కయ్య పల్లి పార్కులను ఇంజనీరింగ్ బాగా అధికారులతో కలిసి పరిశీలించారు. నెహ్రూ పార్క్ నందు మరుగుదొడ్లను పరిశీలించిన కమిషనర్ వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పార్కు నందు నిరుపయో గంలో ఉన్నటువంటి పలు మెటీరియల్ లను షిఫ్ట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. పార్కు నందు కంపోస్టింగ్ పిట్లను ఏర్పాటు చేయుటకు తగిన ప్రణాళికలను సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. పార్క్ నందు ఓపెన్ జిమ్ యొక్క ఎక్విప్మెంట్లను మరమ్మత్తులు చేయించు విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశిం చారు. రాజీవ్ పార్క్ పరిశీలనలో భాగంగా బయట ఉన్నటువంటి బేవర్స్ డ్యామేజ్ లను తక్షణమే మరమ్మతులు చేయించవలసినదిగా అధికారులకు ఆదేశించారు. భగత్ సింగ్ పార్క్ మరియు కడప ఫుడ్ ప్లాజా పరిశీలనలో భాగంగా ఏనుగు బొమ్మ మరియు ఫౌంటెంట్ చుట్టూ రైలింగ్ ఏర్పాటు చేయు విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. కడప నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయుటకు పార్కు నందు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అక్కడ జరుగుతున్నటువంటి పెయింటింగ్ పనులను పలు రకమైన ఆరాధకరమైన చిత్రాలతో పూర్తి చేయవలసిందిగా అధికారులకు సూచించారు. కడప నగర అభివృద్ధిలో భాగంగా జరుగుచున్నటువంటి పనులను ఎటువంటి జాప్యం జరగరాదని నాణ్యత లోపాలు లేకుండా పనులను పూర్తి చేయు విదంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు.

ఉధృతం అవుతున్న దేశం దీక్షలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ, నిరసన దీక్షలకు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు, కడప నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఉధృతంగా కొనసాగుతున్నాయి. నగరంలోని పంద్ర కోటేశ్వరమ్మ జూనియర్ కళాశాల వద్ద శుక్రవారం నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో నియోజకవర్గ ఇన్చార్జి మాధవి, నగర మహిళా అధ్యక్షురాలతోపాటు అధిక సంఖ్యలో మహిళలు దీక్షలో కూర్చుని, ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం, సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ అన్యాయం, అక్రమం, దౌర్జన్యం తాత్కాలి కమని, ఆఖరుకు న్యాయమే గెలుస్తుందని, చంద్రబాబు అక్రమ అరెస్టులో న్యాయమే గెలుస్తుందని నొక్కి చెప్పారు. నీతి, నిజాయితీకి నిలువుటద్దం అయినా చంద్రబాబు పై అవినీతి బురద జల్లే అందుకే, అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన వైకాపా పూర్తిగా ప్రజాభిమానం కోల్పోయిందని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు హరి ప్రసాద్, గోవర్ధన్ లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు, నారా లోకేష్ పర్యటనలకు విశేష ప్రజాదరణను చూసి, ఓటమి భయంతో జగన్ అక్రమ కేసులతో చంద్రబాబును జైలుకు పంపారని వారు మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి నిరంతరం శ్రమించిన, చంద్రబాబుకు ప్రజాబలం, భగవంతుని ఆశీస్సులు ఉన్నాయని, త్వరలో జైలు నుంచి బయటికి వస్తారని అన్నారు. నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కొనలేక అక్రమ కేసులతో చంద్రబాబును జైలుకు పంపడం దుర్మార్గమన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానపరెడ్డి రవిశంకర్ రెడ్డి, కొమ్ములపాటి సుబ్బరాయుడు, జల తోట జయ కుమార్, మురికి నాటి అంజి, టిడిపి కార్యకర్తలు, నాయకులు, మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

సభ్య సమాజం తలదించుకునేలా టిడిపి సభ్యుల తీరు

----- వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ -----

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సభ్య సమాజం తలదించుకునేలా అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ సభ్యుల తీరు ఉందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రవర్తన సక్రమంగా లేదన్నారు.సినిమాల్లో లాగా అసెంబ్లీలో మీసాలు తిప్పటం తొడలు గొట్టడం,ఈలలు కేకలతో విజిల్స్ వేయటం సిగ్గుచేటు అన్నారు.అసెంబ్లీ గౌరవానికి బంగం కలిగేలా టిడిపి ఎమ్మెల్యేలు వ్యవహరించారన్నారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉన్న వారెవరూ ఇలా చేయరన్నారు. చంద్రబాబును జైలులో చంపేందుకు వైయస్సార్సీపి ప్రభుత్వం కుట్రపన్నుతోందని లోకేష్ ఆరోపించడం దారుణమన్నారు. దోమలు కుట్టడం వల్ల చంద్రబాబుకు హాని జరుగుతుందని టిడిపి అడ్డగోలుగా ప్రచారం చేయటం అన్యాయ మన్నారు. బాబు భద్రతకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, అవసరమైతే ఇంకా చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. చంద్రబాబుకు ఎవరితోనైనా హాని ఉందంటే అది వారి కుటుంబ సభ్యులతోనే తప్పా, ప్రభుత్వంతో కాదన్నారు. స్కిల్ స్కామ్ లో సూత్రధారి,పాత్రధారి బాబేనన్నారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారమే అయన జైలులో ఉన్నారన్నారు. ఆయన విజనరీ కాదు..,ప్రిజనరీ అని నేటితో తేలిపోయిందని ఎద్దేవా చేశారు.ఇన్నాళ్లు ఆయన నిప్పు, ఉప్పు అని బాబు చేసిన ప్రచారమంతా ఒట్టిదేనని రుతువైందన్నారు. తెలుగుదేశం పార్టీకి ఆదరణ కరువైందని, అందుకే వారు పిచ్చి పట్టినట్లు ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు

విశాలాంధ్ర-పీలేరు : ప్రకృతి సాగులో అంతర్ పంటలను సాగు చేయడం వలన అధిక దిగుబడులతో పాటు అధిక ఆదాయం సాధ్యమవుతుందని అన్నమయ్య జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు చంద్ర నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అయ్యావారిపల్లి లో రైతులు సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రసాయనాలు లేకుండా ప్రకృతి వ్యవసాయ సాగును ప్రకృతి సాగులో అంతర్ పంటలను సాగు చేయడం వలన రైతులకు నిరంతరం ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయని,ఈ విషయాలను రైతులకు మరింత అవగాహన కల్పించాలని సూచిం చారు. అనంతరం ప్రకృతి సాగులో ఏ గ్రేడ్ తరహా వ్యవసాయ సాగు చేపట్టిన రైతులను ఆయన అభినందిం చారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా అడిషనల్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్యశోదమ్మ, ఏడిఏ వాణిశ్రీ, ఎం ఏ ఓ హేమలత, హేమలత బి ఏ ఏ గణేష్,ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

హిందువుల్లో ప్రథమ పూజ్యుడు విఘ్నేశ్వరుడు

------ వైసీపీ మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య ------

విశాలాంధ్ర-అట్లూరు : హిందువుల్లో ప్రథమ పూజ్యుడు విఘ్నేశ్వరుడు అని, అన్ని పూజలలో విఘ్నేశ్వరుడిని ముందుగా పూజిస్తామని ఇది హిందు సంప్రదాయమని వైసీపీ మండల నాయకుడు, ఎంపీపీ ఇన్ఛార్జి పోతిరెడ్డి రెడ్డయ్య అన్నారు. శుక్రవారం కడప నగరంలోని ఎన్జీవో కాలనీ నందు 9వ వార్షికోత్సవం సందర్భంగా వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పోతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక చవితిని ప్రజలందరు భక్తిశ్రద్దలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకొని నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. డీజే, పాటకచేరీలతో స్వామి వారిని నిమజ్జనానికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సాయి మహేష్, క్రికెట్ సుబ్బారెడ్డి, ఫైనాన్స్ మధుసూదన్‌రెడ్డి, ఫైనాన్స్ సుబ్బారెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, కార్పొరేటర్ మల్లికార్జున, రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

- పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం

విశాలాంధ్ర-రాయచోటి: షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధనకై ఎంఆర్‌పిఎస్, ఎం ఎస్ పి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం.ఆర్.పి.ఎస్, ఎం ఎస్ పి అన్నమయ్య జిల్లా ఇన్చార్జి కేఎస్ రాజు మాదిగ. ఎంఆర్‌పిఎస్ అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి రవీంద్ర మాదిగ నాయకత్వంలో ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్, తంబళ్ల పల్లి ఇన్చార్జి దుమ్ము చిన్న, మదనపల్లి టౌన్ ఇన్చార్జ్ వై రాజా, ఎమ్మార్పీఎస్ మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి శేఖర్, పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రయ్య ఆధ్వర్యంలో జిల్లాలోని ఎమ్ ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి నాయకులు శుక్రవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం విజయవ ంతంగా నిర్వహిం చారు. మొట్టమొదటిగా నిరాహారదీక్ష శిబిరంలో మధ్యాహ్నం వరకు నిరాహార దీక్ష నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ ఎదుట పోలీస్ బందోబస్తు నడుమ ఈ పార్లమెంట్ సమావే శంలోని వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి ఎమ్మార్పీఎస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ముట్టడించారు అనంతరం పోలీసులు కలగజేసుకొని ఎంఆర్‌పిఎస్ ముఖ్య నాయకులను కలెక్టర్ వద్దకు తీసుకెళ్లి వినతిపత్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కేఎస్ రాజు మాదిగ జిల్లా అధికార ప్రతినిధి రవీంద్ర మాదిగ లు సయుక్తంగా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో షెడ్యూల్ కులాల ఏబీసీడీ వర్గీకరణకు చట్టభద్దత కల్పించాలని మాదిగ మాదిగ ఉపకులాలకు విద్య ఉద్యోగ రంగాలలో అభివృద్ధికి తొర్పడాలని కేంద్ర ప్రభుత్వనికి విన్నవించుకుంటూన్నామన్నారు. ఎందుకంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందు పరచిన ఈ అంశ్యం ని ఎందుకు అమలు పరచలేక పోతున్నారు ఒక్కసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలి అని ఎం ఆర్ పి ఎస్ తరుపున మా డిమాండ్ తెలియజేస్తున్నామన్నారు. అలాగే ఒకప్పటి బిజెపి పార్టీ ప్రతి పక్షం లో ఉన్నప్పుడు వారి పార్టీ మ్యాన్ పేస్టులో మేము అధికారం లోకి వచ్చిన వందరోజులో షెడ్యూల్ కులాల ఏబీసీడీ వర్గీకరణ చేస్తాం అని చెప్పి ఇప్పటికి 9 సంవత్సరాల గడుస్తున్న కేంద్ర ప్రభుత్వం మాదిగ మాదిగ ఉపకులాల పట్ల అసమా నత్వం చూపుతున్న నేపథ్యంలో ఈరోజు మాదిగ లు రోడ్లు ఎక్కే పరిస్థితి వచ్చింది. కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలకు రాబోవు రోజులలో షెడ్యూలా కులాలకు సంపూర్ణత న్యాయం చేయలేక పోతే మీకు రాజకీయ గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షు రాలు ఎస్ స్వర్ణలత మాదిగ, కె.వి పల్లి మండలం ఎం ఆర్ పి ఎస్ ఇన్చార్జి వంగల్ల శ్రీనివాసులు మాదిగ, కె.వి పల్లి ఎం ఎస్ పి మండల ఇంచార్జ్ దొడ్డి చలపతి మాదిగ, దేవపట్ల ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకుడు ఈపూరి వెంకటరమణ మాదిగ, పీలేరు మండలం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి చరణ్, ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శిలు మోపూరు మంజునాథ్ మాదిగ, అంజి బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అమృతపురి నాగేశ్వరయ్య మాదిగ, రాజు మాదిగ, బేత పూరి ప్రణీత్ మాదిగ, వేతుపూరు మదనమోహన్ మాదిగ, రమణ మాదిగ,ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.